


# గేదరింగ్ ఫుట్

ఈ టుటోరియల్ లో ఉషా జానోమ్ గేదరింగ్ ఫుట్ ని ఎలా ఉపయోగించాలో నేర్చుకుంటాం.




పేరుకి తగినట్టే ఇది మీరు ఏ గుడ్డముక్కనైనా ఒకటిగా కలిపి కుట్టేలా చేస్తుంది. నిజానికి, ఇది ఒకవైపు మీరు ఒక గుడ్డముక్కలో సాఫ్ట్ గేదర్స్ చేయటానికి సహాయపడుతున్నా, మరోవైపు గేదరింగ్ ఫుట్ కూడా గేదరింగ్ అవసరమైన, గేదరింగ్ అవసరంలేని రెండు గుడ్డముక్కలని ఒకటిగా కలిపి కుట్టేందుకు మీకు సహాయపడుతుంది. నడుం దగ్గర గేదర్స్ ఉండి, ఫిట్టెడ్ టాప్ డ్రెస్ లా అన్నమాట.

ఉషా జానోమ్ గేదరింగ్ ఫుట్ తో గేదర్స్ పెట్టటం ఎలాగో తెలుసుకోవాలంటే, మీకు 21 X 8 ఇంచెస్ ఫ్యాబ్రిక్ ఒకటి కావాలి, అలాగే 8 X 8 ఇంచెస్ ఇంకా 21 X8 ఇంచెస్ ఉన్న రెండు ఫ్యాబ్రిక్ ముక్కలు కావాలి, అలాగే అదే రంగు దారాలు కూడా కావాలి.




ముందు ఒక ఫ్యాబ్రిక్ మీద సాఫ్ట్ గేదర్స్ ఎలా పెట్టాలో నేర్చుకుందాం. నేను చేస్తున్నట్టుగా ఫుట్ స్క్రూ ని లూస్ చేసి సాధారణ ప్రెస్సర్ ఫుట్ ని తొలగించాలి. తర్వాత గేదరింగ్ ఫుట్ ని పెట్టి స్క్రూ తో గట్టిగా బిగించాలి.






పాటర్న్ సెలక్టర్ ఏ ని తిప్పి మీ మెషిన్ ని సెట్ చేసుకోండి. కుట్టుపొడవుని గరిష్ఠంగా ఉంచండి, త్రెడ్ టెన్షన్ డయల్ ని మాగ్జిమమ్ లో ఉంచండి.












పెద్ద పొడవాటి ఫ్యాబ్రిక్ ని గేదరింగ్ ఫూట్ కింద పెట్టి, కుట్టటం మొదలుపెడితే చాలు, మిగిలిన పనంతా మెషిన్ చేయటాన్ని ఎంజాయ్ చేయవచ్చు. మీరు కుడుతుంటే ఫ్యాబ్రిక్ సున్నితంగా గేదర్ అవుతుంది.

మీరు కుట్టు పూర్తి చేయగానే దారాన్ని తెంపండి, మీదగ్గర ఇప్పుడు గేదర్డ్ ఫాబ్రిక్ ముక్క ఉంది. ఇప్పుడు దీన్ని ఇంకాస్త పైకి తీసుకువెళ్ళి, గేదరింగ్ ఫూట్ ని ఉపయోగించి రెండు ఫ్యాబ్రిక్ ముక్కలను ఎలా కలిపి కుట్టాలో తెలుసుకుందాం.

ఇప్పుడు పొడవాటి బేస్ ఫ్యాబ్రిక్ ముక్కని ఫూట్ కింద పెట్టి, అదే ఫ్యాబ్రిక్ చిన్న ముక్కని దానిపైన రాంగ్ సైడ్ లో పెట్టి, దాన్ని గేదరింగ్ ఫూట్ లోపల పెట్టాలి.

ఇన్సర్ట్ చేసిన ఫ్యాబ్రిక్ పై ముక్క కొద్దిగా వదులుగా ఉంటుంది, అందువల్ల కుట్టేటప్పుడు స్ట్రయిట్ గా పట్టుకోవాలి. కుట్టటం మొదలుపెట్టండి.

ఫూట్ కింద ఉన్న ఫ్యాబ్రిక్ ముక్క గేదర్ అవుతుంటుంది, అలాగే పైన ఉన్న మరొక ఫ్యాబ్రిక్ ముక్కకి కుట్లు పడుతుంటాయి. అలా కుట్లు పడుతుండటం చూస్తుంటే అందంగా ఉంటుంది.

మీరు నాన్ గేదర్డ్ ముక్క చివరికి చేరుకోగానే, మెషిన్ నుండి దాన్ని తీసేసి, అదనపు ఫ్యాబ్రిక్ని కత్తిరించేయాలి.

అద్భుతంగా ఉందికదా. మీపాత బట్టలకు కొత్త రూపాన్ని ఇచ్చేందుకు ఆ ఫ్రిల్స్, గేదర్స్ ని వాటికి జోడించండి. పెద్ద ఫ్రిల్ పెట్టిన పెన్సిల్ స్కర్ట్ ఎలా ఉందో చూడండి. వావ్. ఇంకెందుకాలస్యం, ఎటువంటి గార్మెంట్ లేదా యాక్సెసరీకైనా సంపూర్ణత్వాన్ని మరియు శైలిని జోడించండి.

సృజనాత్మకంగా ఉండండి – అవి ఆడంబరమైన మహిళగా చేస్తాయి లేదా అవి పిజ్జాజ్ లో ముంచెత్తుతాయి.